
మాధవీలతతో కలిసి పోలింగ్‌ను పరిశీలిస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు కొడి మహేందర్


హకీంపేట్‌లో ఓటు వేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్


గౌలిగూడలో ఓటు వేసిన హైదరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్


హకీంపేట్‌లో పోలింగ్ బూత్‌లను పరిశీలించిన మజ్లిస్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ


వీల్‌చైర్ లేకపోవడంతో భుజాలపై పట్టుకొని తీసుకొస్తున్న కుటుంబ సభ్యులు


రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ జీపీ రాములు దంపతులు


మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్


ఆగాపురాలో.. మెట్టు సాయికుమార్


రిలయన్స్ హైటెక్ స్కూల్ విద్యాసంస్థల డైరెక్టర్ జితేందర్ సింగ్ తదితరులు


ఉప్పగూడ మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ జనగామ మధుసూదన్ గౌడ్ దంపతులు


నాగ్‌నాథ్ మాశెట్టి కుటుంబ సభ్యులు

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

- ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ప్రముఖులు
- ఎన్నికల సరళిని పరిశీలించిన ప్రజా ప్రతినిధులు
- పోలీసుల భారీ బందోబస్తు

చార్మినార్: పాతబస్తీలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చార్మినార్, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా తదితర శాసనసభ నియోజకవర్గాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య పోలింగ్ కొనసాగింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభమైనా.. 8–9 గంటల మధ్య మాత్రమే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చారు. మధ్యాహ్నం ఎండ వేడిమి కావడంతో ఓటర్ల రాక పూర్తిగా తగ్గిపోయింది. తిరిగి సాయంత్రం 4–5 గంటల సమయంలో తిరిగి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

- పాతబస్తీ నియోజకవర్గాల్లోని పలు పోలింగ్ స్టేషన్లలో సంబంధిత పోలింగ్ అధికారులు ఓటర్లను గుర్తింపు కార్డుల కోసం ఆరా తీయలేదు.
- చాలా పోలింగ్ కేంద్రాల్లో ఓటరు స్లిప్పులతోనే ఓటు వేయడానికి అనుమతించారు.
- చాలా పోలింగ్ కేంద్రాల్లో ఒకరి పేర్లపై మరోకరు బోగస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు.
- ఎపిక్ కార్డులు చాలా వరకు ఓటర్ల వద్ద అందుబాటులో లేకపోవడంతో ఓటరు స్లిప్పులను అనుమతించడంతో పాతబస్తీలో బోగస్ ఓటర్లకు అవకాశం ఏర్పడింది.
- యాకుత్‌పురా, చార్మినార్ తదితర శాసన సభ నియోజకవర్గాల పరిధిలోని పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించిన బీజేపీ అభ్యర్థి మాధవీలత ఎపిక్ కార్డులు లేకున్నప్పటికీ ఎలా ఓటింగ్‌కు అనుమతిస్తున్నారంటూ సంబంధిత పోలింగ్ అధికారులను నిలదీశారు.
- కొన్ని చోట్ల వాగ్వాదం సైతం జరిగింది.
- ఓటరు లిస్టులో తమ పేర్లు గల్లంతవడంపై ఓటర్లు నిరసన వ్యక్తం చేశారు.
- ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దక్షిణ మండలం పోలీసులు అదనపు బలగాలను మోహరించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు.
- సున్నితమైన అన్ని ప్రాంతాల్లో నిఘాను ముమ్మరం చేసి బందోబస్తును విస్తృతం చేశారు.
- నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, దక్షిణ మండలం డీసీపీ స్నేహ మెహ్రా వేర్వేరుగా పాతబస్తీలో పర్యటించి ఎప్పటికప్పుడు శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

పత్తా లేని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల పోలింగ్ ఏజెంట్లు..

- చాలా పోలింగ్ కేంద్రాల్లో మజ్లిస్ పార్టీ ఏజెంట్లు తప్పా.. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్స్ కనిపించలేదు.
- కొన్ని పోలింగ్ కేంద్రాల్లో కేవలం మజ్లిస్ పార్టీ ఏజెంట్లు మాత్రమే కనిపించగా.. మరికొన్ని పోలింగ్ కేంద్రాల్లో బీజేపీ అభ్యర్థుల ఏజెంట్లున్నారు.
- కాంగ్రెస్ పార్టీ తరపున ఎక్కడా పోలింగ్ ఏజెంట్స్ కనిపించ లేదు.
- అంతేకాకుండా పోలింగ్ సరళిని పరిశీలించడానికి సైతం అటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహ్మద్ వలీ ఉల్లా సమీర్, ఇటు బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాతబస్తీలో ఎక్కడా పర్యటించ లేదు.
- దీంతో ఒకవైపు సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, మరో వైపు బీజేపీ అభ్యర్థి మాధవీలత మాత్రమే పాతబస్తీలో పర్యటిస్తూ పోలింగ్ సరళిని పరిశీలించారు.

కార్వాన్‌లో మందకొడిగా పోలింగ్..

గోల్కొండ: హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కార్వాన్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పోలింగ్ మందకొడిగా సాగుతుంది. గోల్కొండ, కార్వాన్ డివిజన్‌లలో ఉదయం 6.30 గంటలకే పలువురు ఓటు వేయడానికి పోలింగ్ బూత్ ముందు క్యూ కట్టారు. అయితే నానల్‌నగర్, లంగర్‌హౌస్, టోలిచౌకీ డివిజన్‌లలో మాత్రం పోలింగ్ మందకొడిగా సాగింది. ఈ డివిజన్‌లలో ఉదయం 10 గంటల వరకు ఒకరు ఇద్దరు ఓటర్లు తప్ప ఓటర్లు లేక పోలింగ్ బూత్‌లు వెలవెలబోయాయి. ఉదయం 11 గంటల నుంచి ఓటు వేయడానికి మహిళలు బారులుతీరారు. నానల్‌నగర్ డివిజన్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి పెద్ద సంఖ్యలో పోలింగ్ బూత్‌ల వద్ద పెద్ద సంఖ్యలో ఓట్లు వేయడానికి బారులుతీరారు.

నాంపల్లి నియోజకవర్గంలో..

నాంపల్లి: నాంపల్లి నియోజకవర్గంలో మొత్తం 3,26,084 మంది ఓటర్లు ఉన్నారు. 106 లోకేషన్స్‌లో 277 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఆసిఫ్‌నగర్, మెహిదీపట్నం, మురాద్‌నగర్, గుడిమల్కాపూర్, అహ్మద్‌నగర్, రెడ్‌హిల్స్, మల్లేపల్లి, విజయనగర్ కాలనీ డివిజన్లలో ఎన్నికలు జరిగాయి. అహ్మద్‌నగర్ డివిజన్‌లోని ఫస్ట్‌లాన్సర్‌లో ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే తన తండ్రిని వీల్‌చైర్ మీద పోలింగ్‌స్టేషన్‌కు తీసుకెళ్లి ఓటు వేయించేందుకు సహకరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. డీసీపీలు అక్షాంశ్ యాదవ్, శ్వేతారెడ్డి, సైఫాబాదు ఏసీపీ సంజయ్‌కుమార్, ఆసిఫ్‌నగర్ ఏసీపీ బి.కిషన్‌కుమార్, సీఐలు అభిలాష్, ప్రవీణ్‌కుమార్, సీతారాములు, టంగుటూరి రాంబాబు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎప్పటికప్పుడు ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఎన్నికల సరళిని, భద్రతను సమీక్షించారు.

గోషామహల్ నియోజకవర్గంలో..

అబిడ్స్/సుల్తాన్‌బజార్: గోషామహల్ నియోజకవర్గంలో 235 పోలింగ్ స్టేషన్లలో సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు సాగింది. గన్‌ఫౌండ్రీ, జాంబాగ్, బేగంబజార్, గోషామహల్, మంగళ్‌హాట్, దత్తాత్రేయనగర్ డివిజన్లలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎక్కువ శాతం వృద్ధులు తమ కుటుంబ సభ్యుల సాయంతో తమ ఓటు హక్కును వినియోగించుకోవడం కనిపించింది. ఉదయం నుంచి గన్‌ఫౌండ్రీ డివిజన్‌లోని వీవీ కాలేజ్, సుల్తాన్‌బజార్ బాయ్స్ హైస్కూల్, ఆర్యకన్య, మనోరంజితం, ఇండోమెంట్, సారస్వత పరిషత్ తదితర పోలింగ్‌స్టేషన్లలో ఉదయం నుంచి పోలింగ్ మందకొడిగా సాగింది. మధ్యాహ్నం తర్వాత పోలింగ్ జోరందుకుంది. బొగ్గులకుంటలోని సారస్వత పరిషత్ పోలింగ్‌స్టేషన్, సుల్తాన్‌బజార్ బాయ్స్ హైస్కూల్ పోలింగ్‌స్టేషన్లలో తమ ఓటు గల్లంతయ్యాయని ఓటర్లు కొంత గందరగోళం సృష్టించారు. సారస్వత పరిషత్ పోలింగ్‌స్టేషన్‌లో ఒక ఓటరు తన ఓటు కావాలనే తీశారని చెప్పడంతో బీజేపీ కార్పొరేటర్ భర్త ఓంప్రకాష్ భీశ్వ తన అనుచరులతో పోలింగ్‌స్టేషన్‌కు చేరుకుని ప్రిసిడింగ్ అధికారిని నిలదీయడంతో ఆ పోలింగ్‌స్టేషన్‌లో కొంత గందరగోళం నెలకొంది. అయితే సదరు ఓటరు ఓటు వేరే పోలింగ్‌స్టేషన్‌లో ఉండడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

యాకుత్‌పురా నియోజకవర్గంలో..

యాకుత్‌పురా: యాకుత్‌పురా నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు లేకపోవడంతో బోసిపోయాయి కనిపించాయి. యాకుత్‌పురా, రెయిన్‌బజార్, ఎస్ఆర్‌టీ కాలనీ, జఫర్‌రోడ్డు, అమన్‌నగర్–ఏ, చాచా గ్యారేజ్, భవానీనగర్, తలాబ్‌కట్టా, నషేమన్ నగర్ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం నుంచి పోలింగ్ మందకొడిగా జరిగింది. ఎన్నికలను పురస్కరించుకొన్ని కేంద్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ఓటు హక్కు వినియోగించుకోవాని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరిచినా ప్రజలు ఆసక్తి చూపడం లేదు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు మీర్‌చౌక్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రలతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.


గుడిమల్కాపూర్‌లో.. దేవర శ్రీనివాస్


సుమన్ కుమార్ ముదిరాజ్ దంపతులు


తన తండ్రిని వెంట తీసుకెళ్తున్న ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్


జాంబాగ్‌లో.. బీజేపీ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్


గోల్కొండలో ఓటు వేసిన బీజేపీ నాయకుడు శ్రీకాంత్‌చారి


కోలేటి దామోదర్ గుప్తా


ఎల్‌బీనగర్ విఘ్నేశ్వర స్కూల్ వద్ద..


గౌలిపురా కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు


బేగంబజార్‌లో ధినేష్‌యాదవ్ సాయంతో ఓటు వేసిన 96 ఏళ్ల వృద్ధురాలు శారదా భాయ్


గోషామహల్ బీజేవైఎం కన్వీనర్ సోమరాజు సింగ్


తలాబ్‌కట్టాలో ఓటర్లు లేక బోసిపోయిన పోలింగ్ కేంద్రం


దోర్‌బస్తీలో.. వెంకటేష్ యాదవ్


వివేకానంద నగర్‌లో..ఠాకూర్ జీవన్‌సింగ్


ఓటు వేసిన పురానాపూల్ మజ్లిస్ పార్టీ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్


బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి టి.యోగ్‌రాజ్ సింగ్


కేఎస్‌నగర్‌లో ఓటర్‌స్లిప్ ఇస్తున్న కాశిబుగ్గ బాబన్న, నీలకంఠం గౌడ్‌లు


తూమ్‌కుంట అరుణకుమార్


కుటుంబసభ్యులతో కలిసి ఓటు వేసిన బేగంబజార్ కార్పొరేటర్ శంకర్‌యాదవ్


గన్‌ఫౌండ్రీలో ఓటును వినియోగించుకునేందుకు వీల్‌చైర్లలో వచ్చిన వృద్ధులు


రాకేష్ తివారి


కాశమోనీ శ్యాంరావు ముదిరాజ్


గాజుల అంజయ్య దంపతులు


చాంద్రాయణగుట్టలో..


టీపీసీసీ కార్యదర్శి కె.ఎస్.ఆనంద్‌రావు


మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన


డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని


నందకిశోర్ వ్యాస్ బిలాల్ దంపతులు

గుండెపోటుతో బీజేపీ నేత మృతి


అల్వాల శ్యాంరావు

లంగర్‌హౌస్: బీజేపీ సీనియర్ నాయకుడు, ఎస్సీ మోర్చా గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షుడు అల్వాల శ్యాంరావు గుండె పోటుతో మృతిచెందాడు. లంగర్‌హౌస్ అంబేడ్కర్‌నగర్‌లో నివాసముండే అల్వాల శ్యాంరావు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాల ఒంటి గంట ప్రాంతంలో ఇంటి ముందు ఫోన్ మాట్లాడుతూ అవతలి వ్యక్తిపై అరుస్తు ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే కుటుంబీకులు దగ్గరలోని ఆస్పత్రికి తరలించగా పరిశీలించి వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్ అక్కడకు చేరుకొని ఆయన మృతదేహంపై బీజేపీ పార్టీ జెండా పరిచి నివాళ్లు అర్పించారు.

బుల్లెట్ బండి పేలిన ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


మహ్మద్ నదీం (ఫైల్)

గౌలిపురా: మొఘల్‌పురాలో బుల్లెట్ పెట్రోల్ ట్యాంక్ పేలిన ఘటనలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందాడు. భవానీనగర్ ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. జహంగీర్‌నగర్‌కు చెందిన అబ్దుల్ రహీం ఖాన్ ఆదివారం బుల్లెట్‌పై తన భార్య నేహాతో వెళ్తుండా నసీర్ ఫంక్షన్ సమీపం వద్దకు రాగానే బండి నుంచి స్వల్పంగా మంటలు వచ్చాయి. బైక్ కింద పడిపోవడంతో పెట్రోల్ ట్యాంక్ పేలి మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో అబ్దుల్ రహీం ఖాన్ (30)తో పాటు స్థానికంగా మంటలను ఆర్పేందుకు సహాయం చేసిన సలేహా, షేక్ అజీజ్, ఖాజా పాషా (26), మహ్మద్ నదీం (32), షౌకత్ అలీ, మహ్మద్ హుస్సేన్ ఖురేషి (19), షేక్ ఖాదర్ (25), గౌస్ రహమాన్ (30) గాయాలకు గురయ్యారు. మంటలను ఆర్పే ప్రయత్నంలో మొఘల్‌పురా కానిస్టేబుల్ సందీప్ (25) సైతం గాయాలకు గురయ్యాడు. వారిని శాలిబండలోని ఆస్రా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మహ్మద్ నదీం, షౌకత్ అలీ, మహ్మద్ హుస్సేన్ ఖురేషి, షేక్ ఖాదర్‌లు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మహ్మద్ నదీం సోమవారం ఉదయం మృతి చెందాడు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9553955684